# కొత్త (రకం) దోపిడి.

సి.వి. సర్వేశ్వర శర్మ


సిమ్మెంటు రోడ్‌ను ఆనుకుని ఉన్న పెంకుటింటి అరుగుమీద కూర్చు న్నారు కోదండం, అమ్మిరాజు. అరుగుకు సమీపంలో రోడ్డుమీద వారిద్దరి సైకిళ్లు స్టాండు వేసి ఉన్నాయి.

ఎన్నో వాహనాలు, ఎందరో ప్రజలు నిరం తరం వెడుతున్నారు. ఎండకి ఎండుతున్నా, వానకి తడుస్తున్నా రోడ్డు చెక్కు చెదరటం లేదు. కోదండం అన్నాడు 'ధర్మ పెబువులు. సిమ్మెంటు రోడ్డు ఏయించి పున్యం కట్టు కున్నారు'. అమ్మిరాజు 'అవును' అన్నట్లు తలూపాడు.

ఇంట్లోంచి అరుగుమీదకు అడుగుపెడు తున్న చిట్టిబాబు ఆశ్చర్యంగా అమ్మిరాజు, కోదండం కేసి చూశాడు. 'దండాలండి బాబుగారు;వినయంగా అన్నారు ఇద్దరూ. చిట్టి బాబు తనకేసి తను ఒకసారి గర్వంగా చూసు కున్నాడు. ఇంట్లోంచి కుర్చీ తీసుకువచ్చి అరుగుమీద వేసింది సరోజ. లేని దర్జా ఒలక బోస్తూ కుర్చీలో చతికల బడ్డాడు చిట్టిబాబు. సరోజ తలుపునానుకుని నుంచుంది.

'ఎవడు ధర్మ పెబువులు. చెప్పు. ఈ సిమ్మెంటు రోడ్డు ఏయించి నాడా? గొప్ప అమాయకులురా మీరు. ఈ రోడ్డు ఏయిం చినవాడు ఎవడు? ఆడి కుల గోత్రాలు ఎవ డికి తెలీదు! ఈ రోడ్డు కాంట్రాక్టులో ఎంత మింగేశాడో తెలుసా? ' చిట్టిబాబు క్లాసుమొదలు పెట్టాడు.

సిమ్మెంటు రోడ్డును ఆనుకున్న ఇళ్లన్నీ చాలామటుకు మంచి భవంతులే. కాలం కలిసి రాక, గుర్తింపు నోచుకోని చిన్న సైజు రాజకీయ నాయకుడిగా చిట్టిబాబు మిగిలిపో యాడు. ఆదాయం వచ్చేమార్గం కోసం అన్వే షించకపోయినప్పటికి ఎలాంటి విషయాన్నైనా అవలీలగా మాట్లాడగల ధోరణిని మాత్రం బాగా అలవరచుకున్నాడు.



అందుకే చిట్టిబాబు అరుగుమీద ఎవరూ కూర్చోరు. కూర్చుంటే వాళ్ల చెవులు పని చెయ్యడం ఆగిపోయేదాకా వాళ్లని వదలడు. కోదండం, అమ్మిరాజులు చిట్టిబాబుని గుర్తించిన ఇద్దరు మనుషులు. అందుకే తన అభిమానుల దగ్గర విద్యలన్నీ ప్రదర్శిస్తూ ఉంటాడు చిట్టిబాబు.

అమ్మిరాజు, కోదండం కలసి వ్యాపారం చేసుకుంటారు. ఆ పట్టణంలో వారిద్దర్నీ ఎరగనివారు బహుశా ఎవరూ ఉండరు. ఎందుకంటే ఏదో ఒక వీధిలో పేపర్లు కొంటాం! చిత్తుకాగితాలు కొంటాం అనే అరుపులు వినిపిస్తూనే ఉంటాయి.

వాళ్ళిద్దరూ ఎంతో కష్టపడి తిరుగుతారు. చిత్తుకాగితాలు, పేపర్లు, వీక్లీలు, పుస్తకాలు ఒకటేమిటి కాగితాలున్న ఏది దొరికితే దానిని కొంటారు. ఎండా, కొండ తేడా లేకుండా కష్టపడతారు.

చిట్టిబాబు భార్య సరోజ. కొంతవరకూ చదువుకుంది. కాని భర్త ఇష్టప్రకారం గడప దాటి బయటకు వచ్చి నలుగురితో స్వేచ్ఛగా మాట్లాడదు. ఇప్పుడు సరోజను అందరూ చిట్టిబాబుగారి భార్య అని చెప్పుకుంటున్నారు. ఆమె తెలివికి ఆమెను వదలివేస్తే సరోజ మొగుడిగా పదిమందికి తను పరిచయం అవుతాడనే భయం చిట్టబాబుకి లేకపోలేదు.

'అమ్మగారు పుస్తకాలు చూడండి' అమ్మిరాజు కొనుగోలు చేసిన చిత్తుకాగితాల కట్ట లోంచి పాత వీక్లీలను వేరుచేసి ఇచ్చాడు. సరోజ గుమ్మం లోపల కూర్చుని వీక్లీలు తిరగేయడం మొదలుపెట్టింది. రోడ్డున పోయే వారికి సరోజ ఏమి చూస్తోందో తెలియదు. ఎందుకంటే సరోజ చూస్తున్న వీక్లీకి బదులు గుమ్మం గడపరోడ్డు మీద వారికి కన్పిస్తుంది.

ఒకసారి చిట్టిబాబుని సరోజ అడిగింది. ' ఈ చిత్తుకాగితాలు కొని అమ్ముకునే కోదండం, అమ్మిరాజు చాలా కష్టపడతారు కదా! వాళ్ళు ఏమీ సంపాదించినట్లు కనబడరు. ఎప్పుడూ పాతబడిపోయిన పొట్టిలాగు, బాగా చిరిగిపోయిన చొక్కాలతో తినీ, తినక కళ్ళు లోతుకుపోయి ఎప్పుడూ దరిద్రంతో బాధపడుతున్నట్లు కన్పిస్తారెందుకని? '

'ఎవడి అదృష్టం ఆడిది. కాలం కలసిరాక మనం ఇలా ఉన్నాం. చిత్తుకాగితాల వ్యాపారం చేస్తున్న అప్పలస్వామి కాలు బయటపెట్టకుండా ఎంత సంపాదించాడు. అప్పలస్వామి కట్టిన మేడ చిత్తుకాగితాల మేడ- అంటారు. అప్పలస్వామి అదృష్టం అది. చిత్తుకాగితాల వ్యాపారం చేసే మేడ కట్టవచ్చునని ఎవడైనా ఈ వ్యాపారంలో దిగాడంటే ఆడు చిత్తయిపోతాడు. ' చిట్టిబాబు సరోజకు క్లాసు తీసుకుంటున్నాడు.

'అంతెందుకు! నా ఇషయం తీసుకో! అసలు నా పొజిషన్ ఎలా ఉండాలి. ఎలా ఉంది. మన కౌన్సిలర్ నా దగ్గర ఓనమాలు దిద్దాడు. ఆడి అదృష్టం బాగుంది మన అదృష్టం ఇట్టాగుంది' చిట్టిబాబు మాట్లాడుతున్నాడు.

'కూరమాడేటట్లుంది' అని సరోజవంటింట్లోకి వెళ్ళిపోయింది. గళ్లలుంగీ, జేబు బనీను వేసుకుని ఉంటాడు చిట్టిబాబు ఇంట్లో. బయటకు వెళ్ళేటప్పుడు పొడుగు చేతుల లాల్చీ, పైజామా వేసుకుని వెడుతూ ఉంటాడు.

అన్ని కాలాల్లోనూ ఎండ ఉండదు. మబ్బు రోజులు ఉంటాయి. ఎండరోజున అన్నీ ఎండబెట్టుకోవాలి. ప్రతి మనిషికి మబ్బురోజులుంటాయి. మబ్బు విడి ప్రకాశవంతమైన రోజులు వచ్చినపుడు మనిషి జాగ్రత్త పడాలంటాడు చిట్టిబాబు. సంఘంలో ఏవిధమైన స్థానం నోచుకోని చిట్టిబాబు ఆలోచనలన్నీ సరోజకు, కోదండం, అమ్మిరాజుల వంటి వారికే పరిమితం అయిపోతున్నాయి.

సరోజ కాపరానికి వచ్చి పదేళ్లయింది. పద్దెనిమిదవ ఏట పెళ్లయింది. ఈ పదేళ్ల లోను భర్తకు అనుకూలవతిగా ఎంతో పేరు తెచ్చుకుంది. సరోజకు పెళ్లయిన కొత్తలో ఒక రోజున ఒక వ్యక్తి తలుపు తట్టాడు. తలుపు తీసిన సరోజకు ఎదురుగా రాజశేఖర్ కన్పించాడు.

తన పేరు చెప్పుకున్నాడు. కొత్తగా టీచర్ ఉద్యోగంలో చేరినట్లు చెప్పాడు. ఉండేందుకు ఇల్లు కోసం వెతుకుతున్నట్లు, చిట్టిబాబుగారింట్లో ఒక పోర్షన్ అద్దెకు ఇస్తారని తెలిసిందని, చెప్పాడు.

చిట్టిబాబు సాయంత్రం వస్తారని వారితో మాట్లాడమని చెప్పింది. బ్రహ్మచారికి కొంప ఇస్తే కొంప మునుగుతుందని ఆ విధంగా ఎక్కడ, ఎప్పుడు ఎలా ప్రమాదాలు జరిగాయో ఒక మంచి క్లాసు తీసుకుని రాజశేఖర్‌కి చెప్పాడు చిట్టిబాబు.


అదే వీధిలో చివర ఎక్కడో రాజశేఖర్‌కు ఇల్లు దొరికింది. అమాయకంగా ఉండే రాజశేఖర్ రోడ్డున కాలినడకన స్కూలుకు వెళ్ళేవాడు. పదేళ్ళ కాలంలో రాజశేఖర్‌లో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి.

రాజశేఖర్ సైకిలుమీద స్కూలుకు వెళ్లడం, ఖరీదయిన బట్టలు ధరించడం, స్కూటర్ కొనుక్కుని కొత్త పెళ్ళాన్ని ఎక్కించుకుని తిరగడం, అన్నిటికన్నామించి ఉన్నట్టుండి ఒక రోజున తన స్వంత గృహంలోకి గృహప్రవేశం చేయడం సరోజ కళ్లెదుట జరిగిన నిజం.

సరోజకు జవాబు దొరకని ప్రశ్నగా మిగిలింది. 'కష్టే ఫలి' అంటారు. కష్టపడుతున్న కోదండం, అమ్మిరాజులాంటి వాళ్ళు అలాగే ఉండిపోతున్నారు. రాజశేఖర్‌లాంటివాళ్లు ఎలా ఉన్నతి సాధించగల్గుతున్నారు?

వేసవి ఎండ తీవ్రంగా ఉంది. చిట్టిబాబు అరుగుమీద కోదండం, అమ్మిరాజు కూర్చున్నారు. సరోజ తలుపు తీసింది. వాళ్లిద్దరకూ మంచినీళ్లు ఇచ్చింది. చిట్టిబాబు ఇంట్లోలేడు. ఎక్కడికో వెల్లాడు. ఎండ తీవ్రతకు రోడ్డుమీద జన సంచారం ఎక్కువగా లేదు.

## 600 నాటౌట్!



ప్రముఖ మళయాళ నటుడు ప్రేమ్‌నజీర్ ఆరొందల చిత్రాల్లో నటించి ప్రపంచ రికార్డు సృష్టించాడు.

మళయాళ సినిమాలే కాకుండా తెలుగు, తమిళ, కన్నడ భాషా చిత్రాలలో ప్రధాన భూమికలను నిర్వహించిన ప్రేమ్ ఇరవై రెండవ యేడులోనే సినీరంగ ప్రవేశం చేశాడు.

ఎక్కువమంది హీరోయిన్లతో నటించిన రికార్డు కూడా ప్రేమ్‌నజీర్‌దేనట. ఒక్క షీలా అనే నటితోనే నూట పది మళయాళీ సినిమాల్లో హీరోగా నటించాడు. ఒకే సంవత్సరంలో ఎక్కువ సినిమాలు విడుదలైన ఘనత కూడా ప్రేమ్‌నజీర్‌కే దక్కింది. ఈ ప్రపంచ రికార్డుల హీరోకు పద్మభూషణ్ కూడా ప్రదానం చేయబడింది.

స్కూటర్ వస్తున్న చప్పుడు. రాజశేఖర్ స్కూటర్ మీద ఎండలో ఎక్కడికో వెళుతున్నాడు. ముగ్గురూ చూశారు.

'బాబుగారు భలే నిక్కచ్చి మనిషి ' కోదండం అన్నాడు.

'అవును' అన్నాడు అమ్మిరాజు.

' నీకు ఎలా తెల్సు?' సరోజ అడిగింది.

'ఆరి లెక్క ఏరండి!' కోదండం అన్నాడు.

సరోజకు ఆసక్తి అధికమయింది. అయితే తన ఆసక్తి బయటపడకుండా విషయం తెలుసుకోవాలనుకుంది.

'స్కూల్లో మాష్టారు కదా!' సరోజ అంది.

'ఆరి దగ్గర ఎంతమంది చదువుకుంటారో తెలుసాండి. చాలామందిని ఆ బాబు వృద్ధిలోకి తీసుకువస్తారు.' అమ్మిరాజు అన్నాడు.

'ఒకసారి కోదండం ఆరి చేతిలో గొప్ప దెబ్బతినేశాడు' అమ్మిరాజు కోదండం కేసి చూసి నవ్వుతూ అన్నాడు.

' లేదండి అమ్మగారు! రూపాయి దబ్బులు లేకపోతే మా కష్టానికి ఫలితం ఏంటి చెప్పండమ్మా! ఒకసారి ఆరి ఇంట్లో పేపర్లు కొనడానికి ఎళ్లానండమ్మా. '

'ఊ! చెప్పు! వింటున్నాను' సరోజ అంది.

'మహాగొప్ప తెలివైన ఆసామీ! నా కిటుకు ఇట్టే పట్టేశాడు ఆ బాబు. నాతక్కెడ తప్పుడు తూకం పట్టేశారు. దండం పొట్టిగా ఉన్న తక్కెడలో పేపర్లు, పొడగు దండం ఉన్న వైపు తక్కెడలో తూకం రాళ్లు వేశాను. దయగల బాబు కాబట్టే రిపోర్టు ఇవ్వ లేదు. అరంటే నాకు భలే భయం' కోదండం చెపుతున్నాడు.

'రిపోర్టు ఏమిటి?' సరోజ అడిగింది.

'తప్పుడు తూకం వేస్తే నేరం కదండి. శిక్షపడుతుంది. చాలా ఇనయాలు ఆ బాబుకి తెల్సు. చాలా భయం వేసింది అరు చెబుతూంటే. మొత్తంమీద నన్ను వదిలేసారండి. నేను కన్పిస్తే ఆ బాబు ఎంతో అభిమానంగా పలుకరిస్తారండి' కోదండం చెప్పాడు.

రాజశేఖర్ నిజాయితీ, మంచితనం అతనికి ఎంతో సహాయ పడుతున్నాయి. అందుకే ఉన్నతి సాధించగల్గుతున్నాడనుకుంది. ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క రకం. ప్రపంచం పలు వింతల మయం. ఆలోచించే కొద్దీ మనిషి ఊహకందని మనిషి మనస్తత్వాలు. సరోజ ఆలోచనలు అనేక రకాలుగా మొదలయ్యాయి.

రోజులు దొర్లిపోతున్నాయి. ఎవరి అదృష్టాలనుబట్టి వారి జీవితాలు దొర్లుతున్నాయి. ముష్టివాడు మొదలు జమీందారు వరకూ దైనందిన జీవితంలో కార్యక్రమాలను విధి

## కొత్త (రకం) దోపిడీ

తప్పకుండా నిర్వహించుకుంటున్నారు. విధానాల్లో తేడా ఉండవచ్చు.

వేసవి ఎండల తీవ్రత తగ్గలేదు కాని ఎండాకాలం నిష్క్రమించే రోజులు వచ్చాయి. కోదండం, అమ్మిరాజు ఊరంతా తిరిగేరు. సేద తీర్చుకునేందుకు చిట్టిబాబు అరుగుమీద కూర్చున్నారు. అరుగువారగా రోడ్డు మీద సైకిళ్లు రెండూ స్టాండు వేశారు. సైకిలు కేరియర్ మీద కొనుగోలు చేసిన పుస్తకాలు, పేపర్లు ఎత్తుగా కట్టబడి ఉన్నాయి. పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు అమ్మిరాజు, కోదండం.

రాజశేఖర్ హడావిడిగా స్కూటర్ మీద వెళుతున్నవాడు సైకిలు వెనుక ఉన్న పుస్తకాలు చూసి ఆగిపోయాడు.

'కోదండం! ఈ పుస్తకాలు ఎవరు అమ్మారు?' రాజశేఖర్ అడిగాడు. సరోజ అనుకోకుండా కిటికీ దగ్గరకు వచ్చింది. వీధి తలుపు వేసి ఉంది. కిటికీ లోంచి చూస్తోంది. ఆమెకు రాజశేఖర్ కన్పిస్తున్నాడు. కాని రాజశేఖర్‌కి ఆమె కన్పించదు.

'దండాలు! బాబయ్యా! ఎవరు అమ్మారంటే ఏం చెప్పం బాబయ్యా! అనేక ఇళ్లు తిరుగుతాం! ఏం జ్ఞాపకం ఉంటుంది. ఏంటి బాబయ్యా' కోదండం భయంగా చెప్పాడు.

'ఆ పుస్తకాలు చూడనీ' రాజశేఖర్ దాదాపు పుస్తకాలు కట్ట విప్పే ప్రయత్నానికి వచ్చేశాడు.

'నేను తీసి ఇస్తానుండండి బాబయ్యా ' అమ్మిరాజు పుస్తకాల కట్ట విప్పి ఇచ్చాడు.

'రెన్ అండ్ మార్టిన్ రాసిన ఇంగ్లీషు గ్రామరు పుస్తకం. స్టాటిస్టిక్సు పుస్తకం మంచి మంచి విలువైన పుస్తకాలు నాల్గున్నాయి' రాజశేఖర్ ఆశ్చర్యంగా చూశాడు.

నాల్గు పుస్తకాలలో రెన్ అండ్ మార్టిన్ గ్రామర్ పుస్తకం ఎవరు అమ్మారోగాని కొత్త పుస్తకం. చిత్తు కాగితాలతో అమ్మేశారు!

'ఇవి ఏంచేస్తారు?' రాజశేఖర్ అడిగాడు.

'ఏముంది బాబయ్యా. కిలో రెండు రూపాయలు' కోదండం అన్నాడు.

'కిలో మూడు రూపాయలు ఇస్తాను. ఈ పుస్తకాలు నాకు ఇవ్వండి' రాజశేఖర్ స్పష్టంగా అన్నాడు.

'ఏరా? ' కోదండం అమ్మిరాజు కేసి చూశాడు.

'ఆడికి తెలీదు బాబయ్యా! ఈ పుస్తకాలు సగం రేటుకు కొనే ఆ సామీ ఉన్నాడు.



## సౌందర్యానికి

● అరకప్పు పాలలో సగం నిమ్మపండు పిండి బాగా కలిపి, ఆ మిశ్రమాన్ని నిద్రపోయే ముందు ముఖానికి రాస్తే మృదువుగా, అందంగా, ఆకర్షణీయంగా ముఖం ఉంటుంది.

● నిమ్మకాయ బద్దని గోళ్ళ మీద రుద్దితే అవిఎంతో దృఢంగా వుంటాయి.

● నిమ్మరసం ఉడకబెట్టి చల్లారాక చర్మానికి రాసి గంట తరువాత స్నానం చేస్తే చర్మానికి బలం, సౌందర్యం చేకూరుతుంది. రోజూ చెయ్యొవచ్చు.

● నిమ్మరసంలో తేనె కలిపి ఉపయోగిస్తుంటే శరీరం పైని నల్ల మచ్చలు ఉంటే పోతాయి.

● 2 వారాల కోసారి నిమ్మకాయ రసం రాసి వేడి నీళ్ళతో కాపడం పెట్టుకొంటే ముఖం ఎంతో మృదువుగా ఉంటుంది.

● నిమ్మరసాన్ని తలకు పట్టించి 2 గంటలు ఉండి తరువాత తలస్నానం చేస్తే వెంట్రుకలు సిల్కులా ఉంటాయి. చుండ్రు పట్టదు. జుట్టు రాలిపోదు.

● ముఖం జిడ్డు కారితే నిమ్మకాయ రసాన్ని రాస్తే జిడ్డు కారడం ఆగుతుంది.

● నిమ్మరసాన్ని పెరుగులో కలిపి మొహం శుభ్రం చేస్తే మొటిమలు, మచ్చలు, జిడ్డు తేలడం లాంటి బాధలుండవు. 15 నిముషాల తర్వాత మొహం కడగాలి.

ఆయనకు అమ్ముతాం' అమ్మిరాజు తన తెలివికి మురిసిపోతూ అన్నాడు.

చుట్టూ కలియచూశాడు రాజశేఖర్. ఎండ తీవ్రంగా ఉంది. జనసంచారంలేదు. తనను ఎవరూ గమనించటంలేదని రాజశేఖర్ గుర్తించాడు.

'నీ యిష్టం. వచ్చే డబ్బులు పాడుచేసుకోకు. కాని కొట్లో తూకానికి ఇచ్చేస్తే మాత్రం నాకు ఇచ్చెయ్. మూడు రూపాయలు ఇస్తాను కిలోకి' రాజశేఖర్ చెప్పాడు.

'తమరేం చేసుకుంటారు బాబు' ఆతృత ఉండబట్టలేక అడిగాడు అమ్మిరాజు.

'ఆ గొడవ నీకెందుకు. నీకు ఇష్టమైతే ఇయ్యి. లేకపోతే బాబుగారు వెళ్ళిపోతారు.' అన్నాడు కోదండం.

'సరుకు అడిది బాబయ్య ' వినయంగా చెప్పాడు కోదండం. క్షణం ఆలోచించాడు రాజశేఖర్.

'ఏమి చెయ్యదలచావ్. ఇస్తానంటే నాకు ఇయ్యి. లేకపోతే నీ యిష్టం!'

'తమరేం చేస్తారు?' అమ్మిరాజుకు తెలుసుకోవాలని ఉంది.

'నువ్వు అడిగావ్ కాబట్టి చెబుతున్నాను. అడగకపోయినా చెప్పాలనుకున్నాను. 'నీకు సంతానం ఎంతమంది? '

'ఇద్దరు కొడుకులు బాబు. '

'ఏం చేస్తున్నారు. '

'ఏం చేస్తారు బాబు. నాలాగే అల్లు ఎక్కడో తిరుగుతూ ఉంటారు. '

'చదువు ఎందుకు చెప్పించలేదు. '

'డబ్బులేదు బాబు. '

'అదే విషయం నేను చెప్పాలనుకుంటున్నాను. డబ్బులేక నీ కొడుక్కి చదువు చెప్పించలేకపోయావు. కొంచెం డబ్బుండి పుస్తకాలు కొనుక్కోలేకబాధపడే పేదలు బోలెడుమంది ఉన్నారు. '

వినడానికి బాగుంది. న్యాయం కన్పిస్తోంది. ఇద్దరూ వింటున్నారు. సరోజ కూడా వింటోంది.

'నీకు బాధ కలిగితే ఎవరిని తిడుతున్నావ్. దరిద్రగొట్టు సమాజం అంటూన్నావు. సమాజం అంటే ఎవరు? నువ్వూ, నేను, ఇంకా మనలాంటి వారందరూ. ఏమంటావ్. '

'అవును బాబయ్య. '

'పేదవానికి సహాయం ఎవరు చేస్తారు. ప్రభుత్వం చేస్తోంది. సమాజంలో వ్యక్తులుగా మనం కూడా చెయ్యాలి. ఏమంటావ్. '

'నిజమే బాబయ్య. కాని పేదోళ్లం, చదువుకోని వాళ్లం మేము ఏమి చెయ్యగలం బాబు'కోదండం అమాయకంగా అడిగాడు.

'అదేం మాట కోదండం. చదువుకోని వాళ్లం చదువుకోనివాళ్లం అని పదిసార్లు అనుకుని మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోకండి. సమాజంలో ప్రతివ్యక్తికి విలువ ఉంటుంది. అంతవరకూ ఎందుకు గడ్డిపరక అని తేలికగా మాట్లాడతాం. పదిగడ్డిపరకలు కలిస్తే ఏనుగునే బంధించగలవు. '

'గొప్పగా చెప్పారు బాబు' కోదండం అన్నాడు.

'అసలు విషయానికి వస్తున్నా. మీది వ్యాపారం. రూపాయి లాభం వస్తే మీ వ్యాపారం చేసుకోవచ్చు. కిలో బరువుకు మీకు వచ్చే రెండు రూపాయలకన్నా ఒక రూపాయి ఎక్కువ ఇస్తానన్నాను. ఎందుకో తెలుసా. ఈ పుస్తకం పదహారు రూపాయలు. కాని నీ తూకం లెక్కలో కొంటే రూపాయికి వస్తుంది. '

అమ్మిరాజు వింటున్నాడు.

'ఒక రూపాయి ఖర్చు పెట్టేస్తోమత నాకు ఉంది. ఈ పుస్తకం నేను కొంటాను. ఒక పేద విద్యార్థికి దీన్ని ఉచితంగా ఇస్తాను. పదహారు రూపాయలు పెట్టికొని ఇచ్చే స్తోమత నాకు లేదు. నీ వృత్తి రీత్యా ఈ పుస్తకం నీ దగ్గరకు వచ్చింది. వ్యాపార పరంగా నీకు రూపాయి లాభం వస్తుంది. పేదవానికి చేసే సహాయంలో నీ సహకారం కూడా ఉన్నట్లవుతుంది. ఏ మంటావ్ ' అడిగాడు.

'నాకు చాలా హడావుడి పని ఉంది. అర్జంటుగా వెళ్లిపోవాలి. ఏదో ఒక విషయం చెప్పు. ' తొందర పెట్టసాగాడు రాజశేఖర్. అమ్మిరాజు ఏమీ చెప్పటంలేదు.

ఒక విషయం చెబుతాను విను.నీ కొడుకు చదువుకుంటున్నాడనుకో. వాడికి ఈ పుస్తకం అవసరం. పదహారు రూపాయలు పెట్టికొనే తాహతు నీకులేదు. నాలాంటి వాడు ఎవడైనా ఈ పుస్తకం నీ కొడుక్కి ఊరికే ఇచ్చాడనుకో నీకు ఎంత బరువు తగ్గినట్లవుతుంది?

అమ్మిరాజు రాజశేఖర్ చెప్పిన మాటల్లో గొప్పదనం గ్రహించగల్గుతున్నాడు.


నీకొడుక్కి ఒక న్యాయం. మరొకరికింకొక న్యాయం కాదుగదా! ఆలోచించు. రాజశేఖర్ అన్నాడు.

అమ్మిరాజులో మార్పు వచ్చినట్లు లేదు.

"కోదండం. ఒక పని చెయ్యి. ఈ నాల్గు పుస్తకాలు నేను పట్టుకు వెళ్లిపోతున్నాను. అరగంటలో ఇంటికి వెడతాను. ఆలోచించుకో. నీకు ఇష్టం లేకపోతే పుస్తకాలు పట్టుకుపో" రాజశేఖర్ పుస్తకాలు స్కూటర్ ముందున్న పెట్టెలో వేసుకొని వెళ్లిపోయాడు.

రాజశేఖర్ విశాల భావాలు స్వయంగా అవగాహన చేసుకుంది సరోజ. పేదల పాలిటి పెన్నిధి రాజశేఖర్. అందుకే అంత ఉన్నతానికి వచ్చాడు. సమాజంలో దరిద్రాన్ని

# నిమ్మ పండు



పెరుగుతో తల బాగా మర్దన చేసుకుని తలస్నానం చేస్తే ఆడవారి కురులు అందంగా, మృదువుగా, నిగనిగ లాడుతూ ఉంటాయి.

● తులసి ఆకులు నూరి అందులో నిమ్మరసం పిండి ముఖానికి రాయండి. ముఖం మీది మడతలు పోతాయి.

● ముఖంపై మొటిమలు వచ్చిన వారు సాయంత్రం పూట నిమ్మరసం కొద్ది రోజులు వ్రాస్తే తగ్గిపోతాయి.

● పళ్ళు ముత్యాల్లా మెరవాలంటే వారానికోసారి నిమ్మరసంలో ఉప్పును కలిపి పళ్ళుతో మితే తెల్లగా తళతళా మెరుస్తాయి.

● కొబ్బరి లేదా ఆలివ్ నూనెతో నిమ్మరసం కలిపి రోజూ తలకు రాసుకుంటే చుండ్రు పోతుంది. వెంట్రుకలు రాలకుండా ఉంటాయి.

● నిమ్మ బద్దలతో మొహం రుద్ది, నీటిలో నిమ్మరసం పిండి 10 నిముషాలాగి స్నానం చేస్తే చర్మవ్యాధులు రావు. ముడతలు, మచ్చలు, జిడ్డు పోతాయి.

–శ్రీమతి ఎ. సుబ్బలక్ష్మి

# పెళ్ళిళ్ళోయ్!





రేఖ వివాహం అయింది. సోనమ్ పెళ్ళయ్యి వెళ్ళిపోబోతోంది. యిప్పుడు కిమీ కాట్కర్ తనపెండ్లి విషయం ప్రకటించింది. ఇక మిగిలిందల్లా శ్రీదేవి, మీనాక్షి శేషాద్రి, అమృతాసింగ్. మరి వీళ్ల పెళ్లిళ్ళు ఎప్పుడు జరుగుతాయో! ఈ సంవత్సరం వీళ్ళకు అదృష్టం కలిసొచ్చే సంవత్సరంగా చిత్ర రంగంలో పెద్దలందరూ అనుకుంటున్నారు గాని మాధురీ దీక్షిత్‌కు అవకాశాలన్నీ వదిలేసి వీరంతా సంసార జంఝాటంలో పడిపోయేందుకు సిద్ధమవుతున్నారట. చిత్రసీమకు హీరోయిన్లు కరువైపోతున్న ఈ రోజుల్లో వీళ్ళందరికీ ఈ వైరాగ్యం ఎందుకొచ్చిందో ఎవ్వరికీ అంతు చిక్కటంలేదు.



పాత్రోలాలంటే రాజశేఖర్‌లాంటి యువకులు ఎంతో అవసరం అనుకుంది సరోజ.

చిట్టిబాబుకి చెప్పింది. చిట్టిబాబు ఏదో క్లాసు తీసుకోబోయాడు. ఈ సారి సరోజ తీసుకుంది క్లాసు చిట్టిబాబు జీవితంలో ఎందుకుపైకి రాలేకపోతున్నాడో చెప్పింది. పేదలకు సహాయపడి వారికి సాంఘిక న్యాయం జరిగేందుకు కృషి చేయాలని ఉపన్యాసం దంచేసింది.

తెల్లబోయి చూస్తున్న చిట్టిబాబుకి చెప్పింది సరోజ. ఆరు నెలలు సహవాసం చేస్తే వీరు వారవుతారు. కాని మీరు నేను, నేను మీరు అయ్యేందుకు పది సంవత్సరాలు పట్టింది.

సరోజ సాధారణంగా మార్కెట్‌కు వెళ్లదు. ఎందుకంటే అన్నీ చిట్టిబాబు తీసుకువస్తాడు. చిట్టిబాబుకు పెద్ద సెంటిమెంట్. ఏ వస్తువైనా తీసుకువస్తాడు గాని గాజులు మాత్రం తను కొనడు. అవి మాత్రం సరోజ బ్యాంగిల్స్ దుకాణంకు వెళ్లి కొనుక్కుంటుంది.

సరోజ గాజులు కొనుక్కునేందుకు మార్కెట్‌కి వెళ్లింది. గాజులు రకరకాలవి చూస్తోంది. గాజులు దుకాణం ప్రక్కనే పుస్తకాల షాపు ఉంది. సరోజ కొట్టు వెలువల నుంచుని తనపని చేసుకుంటోంది. రాజశేఖర్ వచ్చాడు. స్కూటర్ పుస్తకాలదుకాణం ముందు ఆపాడు.

స్కూటర్ ముందు భాగంలో ఉన్న పెట్టెలోంచి నాల్గు పుస్తకాలు తీసాడు. సరోజకు తెలియకుండానే ఆమె కళ్లు అటుకేసి తిరిగాయి. ఈ పుస్తకాలు ఎక్కడో చూసినట్లనిపించింది సరోజకు.

## కొత్త (రకం) దోపిడి

బాగా గుర్తు తెచ్చుకుంటోంది. పుస్తకాలు నాల్గు కొట్లో ఇచ్చేశాడు. షావుకారు పుస్తకాలు తీసుకున్నాడు.

"ఇవి బెస్టు పుస్తకాలు. నీ యిష్టం వచ్చినట్లు తగ్గించుకొంటే నేను ఒప్పుకోను. రెన్ అండ్ మార్టిన్ గ్రామరు పుస్తకం పదహారు రూపాయలు. నాల్గు రూపాయలు తగ్గించి పన్నెండు రూపాయలూ ఇవ్వాల్సిందే" రాజశేఖర్ చాలా నిక్కచ్చిగా చెబుతున్నాడు.

సరోజ చాలా ఆశ్చర్యపోయింది.

'బాబు వ్యాపారం కిట్టడంలేదు. మీమాట కాదనలేక ఇస్తున్నాను' షావుకారు పళ్లికిలించి మాట్లాడుతున్నాడు.

రాజశేఖర్ చెప్పినవన్నీ డైలాగులేనా? నిజజీవితంలో ఇంత నీచంగా ఉంటాడా? పైకి ఎక్కడా తన మరకల జీవితం కనబడకుండా ఎంత నిజాయితీగా కన్పిస్తాడు.

పేదల పేదరికాన్ని ఆసరా చేసుకుని అమ్మిరాజుకి నచ్చజెప్పి రూపాయకి కొన్న పుస్తకం పన్నెండు రూపాయలకు బజారులో అమ్ముతున్నాడు. పేదలపాలిటి పెన్నిధిగా రాజశేఖర్‌ని అమ్మిరాజు అందరకూ చెబుతున్నాడు. మంచి పబ్లిసిటి.

కాని రాజశేఖర్ పేదల పేదరికాన్ని సొమ్ము చేసుకోగల నేర్పరి. సమాజంలో రాజశేఖర్ లాంటి వారు ఉంటే ఏమవుతుంది? ఆలోచించసాగింది సరోజ.

నాల్గురోజుల క్రితం రాజశేఖర్ లాంటి వ్యక్తులవల్ల సమాజంలో పురోభివృద్ధి ఉంటుందనుకుంది తను. కాని రాజశేఖర్ నిజస్వరూపం తెలిసిన తరువాత ఆ అభిప్రాయం ఎలా నిజమనుకోగలదు.

రాజశేఖర్ చదువుకున్న స్వార్థపరుడు. తన తెలివిని ఉపయోగించి సులువుగా చదువుకోని అమ్మిరాజును ఒప్పించాడు.

అందుకే చదువులేని జనాభా చదువుకున్న వారి చేతిలో సులువుగా పల్టీకొడుతున్నారు. సమాజసేవ గురించి ఉపన్యాసాలు దంచే రాజశేఖర్ ఆలోచనలో మార్పు తీసుకురావాలంటే ఎవరితరం.

చదువుకున్న రాజశేఖర్‌కు తను చేసే, తప్పు తప్పుగా కన్పించదు. అది తన తెలివికి ప్రతిఫలం అనుకుంటాడు. చదువుకున్న కారణంగా అతనికి తోచదు మరొకరు చెపితే వినడు.

చదువుకోని అమ్మిరాజు తనకు చెప్పగలిగిన వాడు చదువుకున్న మహారాజు అని నమ్మాడు. రాజశేఖర్ చెప్పినట్లు విన్నాడు. తప్పుడుతూకం అని హడలుగొట్టి కోదండాన్ని గుప్పెట్లో పెట్టుకున్నాడు రాజశేఖర్.

మనిషి డబ్బు సంపాదించి ఉన్నతుడయ్యాడనే తన భావం లోని దోషాన్ని దిద్దుకోవాలనుకుంది సరోజ. మొదటిసారిగా అనుకుంది ఈ సమాజానికి అసలైన సిసలైన ప్రమాదకారులు స్వార్థపరులని.

అది తన అభిప్రాయం. తన అభిప్రాయంలో న్యాయాన్యాయాలను మరికొన్ని అనుభవాలవల్ల నిర్ణయించుకోవాలనుకుంది సరోజ.○